18వ
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
సోమవారం,31 మార్చి 2025


## పన్ను చెల్లింపులో 50 శాతం రాయితీకి నేడే ఆఖరి రోజు

### - కాకినాడ నగరపాలక సంస్థ కమీషనర్ భావన



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** నేటితో మార్చి నెల ముగియనుంది,ఈ నేపథ్యంలో పన్నులు చెల్లించుటకు ఆఖరి రోజు కావటం మరియు రంజాన్ సందర్భంగా ప్రభుత్వసెలవు వచ్చియున్నందున, ప్రజలకు ప్రభుత్వం ఇచ్చు 50% వడ్డీ రాయతి మరియు పన్ను చెల్లింపు వెసులుబాటు నిమిత్తము ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని కమిషనర్ భావన తెలిపారు. కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలోగల వార్డు సచివాలయాలు 1ఎ,5ఎ,8బి, 9ఎ,10ఎ,14బి,18ఎ, 26బి, 28ఎ,35ఎ&బి, 39ఎ, 41ఎ, 44ఎ, 47ఎ,49బి వార్డులలో మరియు సి&సి థియేటర్ వద్ద గల మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఉదయం 6.00 గం.ల నుండి రాత్రి 9.00 గం.ల వరకు పన్ను చెల్లింపునకు వీలుగా కౌంటర్లను ఏర్పాటు చేయటం జరిగిందని, ప్రజలు సద్వినియోగ పరుచుకొని విధిగా పన్ను చెల్లించాలని కమీషనర్ ఆకాంక్షించారు.

## అందరి జీవితాలలో

# సుఖ సంతోషాలు వెల్లివిరియాలి

### - జిల్లా ప్రజలకు కలెక్టర్ షాన్మోహన్ యుగాది శుభాకాంక్షలు







**కాకినాడ,మేజర్‌న్యూస్ :** విశ్వావసు నామ నూతన సంవత్సరంలో కాకినాడ జిల్లా అన్ని రంగాలలో పురోగమించి అందరి జీవితాలలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసారు.ఆదివారం ఉదయం స్థానిక సూర్యకళామందిరం ఆడిటోరియం లో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలను జిల్లా సాంస్కృతిక మండలి ఆధ్వర్యంలో సాంప్రదాయరీతిలో ఘనంగానిర్వహించారు. ఈవేడుకలకు ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి,విశిష్ట అతిథులుగా జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ బిందుమాధవ్,ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, ఎమ్మెల్యేలు నిమ్మకాయల చినరాజప్ప, వనమాడి వెంకటేశ్వరరావు, పంతం వెంకటేశ్వరరావు, కుడా చైర్మెన్ తుమ్మల రామస్వామి, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, కాకినాడ మున్సిపల్ కమీషనర్ భావన పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు.సన్నాయి విద్వాంసులు ఎన్.సత్తిబాబు, పసుపులేటి లోవ చిట్టి బాబు బృందం నాదస్వర ఆలాపన అనంతరం వేద పండితులు కె.సూర్య శర్మ అవధాని, కె.చంద్రశేఖర శాస్త్రి, బి.వరప్రసాద శర్మ, కె.ఆంజనేయ శాస్త్రి, పి.శ్రీనివాసశర్మ వేదగానంచేసి అతిథులను, ఆహూతులకు మహదాశీర్వచనం పలికారు. పంచాంగకర్త డా.సరిపెల్ల వేంకటశ్రీ రామ చంద్రమూర్తి ఉగాది పంచాంగ శ్రవణం నిర్వహించి విశ్వావసు సంవత్సరంలో నవనాయక ఫలాలు, రాశి ఫలాలు, దేశ కాలమాన పరిస్థితులు, వర్షాలు, పాడిపంటల భవిష్య సూచనలు వివరించారు. వేడుకలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో వైష్ణవి ఆరభి కూచిపూడి నృత్యం, మల్లికార్జున బృందం భరత నాట్యం, ఎస్.అజయ్, టి.ఆనంద్ బృందం సంగీత విభావరి, ఫ్లూట్ కళాకారుడు చందు వేణుగాన రవళి సభికులను అలరించాయి. ఉగాది కవి సమ్మేళనంలో కొరుప్రోలు గౌరినాయుడు సంధానకర్తగా కవులు గరికపాటి సూర్యనారాయణమూర్తి, పసుమర్తి పద్మజావాణి, డా.వేదుల శ్రీరామశర్మ, మార్ని జానకిరామయ్య చౌదరి, ఎన్.వి.వి.సత్యనారాయణ,మాకినీడి సూర్య భాస్కర్, పొత్తూరి సీతారామరాజు, పి.విజయరత్నం, పినపోతు వేంకటేశ్వరరావు, కె.చిన అప్పలరాజు కవిగానం చేసి సభికులను రసవాహినిలో రంజింప చేశారు.ఉగాది వేడుకలో భాగంగా జిల్లా సాంస్కృతిక మండలి

- తరువాయి 2లో..



## రూ.110.84 కోట్లతో రంపచోడవరంలో

# అభివృద్ధి పనులు

### - ఎమ్మెల్యే శిరీష దేవి

**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోకూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రంపచోడవరం నియోజకవర్గంలోరూ 110.84 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి అన్నారు. మండలంలోని వట్టిగడ్డ రిజర్వాయర్ పంట కాలు వకు చెంది రూ.10లక్షలతో చేపడుతున్న వంట కాలువ పూడిక తీత పనులను ఉగాది పర్వ దినం రోజున భూమి పూజ చేసి ప్రారంభించారు.అలానే దూసరపాము మండల పరిషత్ పాఠశాల ఆవరణలో రూ5లక్షలుతో చేపడుతున్న వాలీబాల్, కోకో, లాంగ్ జంప్ క్రీడా మైదాన పనులనుఆమె టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో సాగునీటి చెరువులు, రిజర్వాయర్లు సంబంధిత కెనాల్ పూడిక తీత పనులు పట్టించుకోకుండా గాలికు వదిలేయడంతో రైతుల పరిస్థితి దిక్కుతోచని స్థితిలోపడి రైతులు తీవ్రం గానష్టపోవడంజరిగిందన్నారు.నియోజకవర్గంలో నెలకొన్న సాగునీటి సమస్యను, ఇరిగేషన్‌లో ఖాళీగా ఉన్న పోస్టులు వివరాలు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,నీటి పారుదలశాఖ మంత్రి

- తరువాయి 2లో..

## కళారత్న పురస్కారాన్ని అందుకున్న

# కొండా నరసింహారావు దంపతులు



**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉగాది పండుగ సందర్భంగా వివిధ కళారంగాలలో నిష్ణాతులైన వారికి ప్రధానం చేసే కళారత్న (హంస) పురస్కారాలు మరియు ఉగాది పురస్కారాలు ప్రధాన ఉత్సవం తుమ్మలపల్లి కళాక్షేత్రం విజయ వాడలో ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. రాజమహేం ద్రవరానికి చెందిన డాక్టర్ కొండా నరసింహారావు, అలివేలు మంగా దేవి దంపతులుఅఖండ శంఖా రావంలో కనబరిచిన ప్రతిభకుగాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అత్యంత ప్రతిష్టాత్మకమైన కళారత్న పురస్కారాన్ని ఈ దంపతులు ఇరువురు అందుకున్నారు.

# పిఠాపురం ప్రజలకు పవన్ కళ్యాణ్ లేఖ...

- -దూరంగా ఉన్నా...పిఠాపురం అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నా...
- -మీరిచ్చిన విజయం నాకు అనేక బాధ్యతలు అప్పగించింది
- -మీరు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా...
- -పిఠాపురం ఎమ్మెల్యే, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్





**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** ఉగాది (నూతన సంవత్సరం) సందర్భంగా పిఠాపురం నియోజకవర్గ ప్రజలకు జనసేన అధినేత, పిఠాపురం స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లేక వ్రాశారు. మీరు ఇచ్చిన విజయం నాకు అనేక బాధ్యతలను అప్పగించిందని, మీరు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని పవన్ కళ్యాణ్ లేఖలో పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గ ప్రజలకు వ్రాసిన లేఖ యధాతధంగా ప్రియమైన నాపిఠాపురం నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీ విశ్వావసు నామ నూతన సంవత్సర ఉగాది శుభాకాంక్షలు. ఎన్నో ఆశలతో, మరెన్నో ఆకాంక్షలతో తెలుగు వారి నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంలో ఈనూతన సంవత్సరం మీ అందరి జీవితాల్లో సుఖసంతోషాలు తీసుకురావాలని శ్రీపురుహూతికా అమ్మ వారిని, శ్రీ కుక్కుటేశ్వర స్వామివారిని, శ్రీపాద వల్లభ స్వామి వారిని వేడుకుంటున్నాను. పిఠాపురం నుండి మీరు ఎంతో ప్రేమాభిమానాలతో నన్ను మీ శాసనసభ్యునిగా ఎన్నుకున్న తర్వాత వస్తున్న తొలి ఉగాది ఈ విశ్వావసు నామ సంవత్సరం పిఠాపురం సమగ్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి నాంది పలుకుతుందని నేను

- తరువాయి 2లో..

# పిఠాపురం ప్రజలకు పవన్ కళ్యాణ్ లేఖ...

మొదటిపేజి తరువాయి

విశ్వసిస్తున్నాను. మీరు నన్ను పిఠాపురం ఎమ్మెల్యేగా గెలిపిస్తే, మీరిచ్చిన విజయం నాకు ఉపముఖ్యమంత్రి పదవితో పాటుగా, పలు శాఖలకు మంత్రిగా బాధ్యతలు అందించింది. ఆ బాధ్యతలను నిర్వర్తించే క్రమంలో నేను రాష్ట్రవ్యాప్తంగా దృష్టి పెట్టాల్సి ఉంది. నియోజకవర్గంలో అందుబాటులో లేకపోయినప్పటికీ, అనుక్షణం నా పిఠాపురం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నాను. మాటలు చెప్పడం కంటే, పని పూర్తి చేయడం ముఖ్యమని నేను భావిస్తాను. నేను కనిపించడం కంటే. నా పని మీకు కనిపించాలి. దాని ద్వారా మిమ్మల్ని మెప్పించాలి అనే ఉద్దేశ్యంతో గత పది నెలల కాలంలో పిఠాపురం నియోజకవర్గంలో ఉన్న ప్రధాన సమస్యలను, దీర్ఘకాలిక సమస్యలను అధ్యయనం చేస్తూ, పరిష్కరిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. పిఠాపురం నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తూ పలు కార్యక్రమాలను చేపట్టాను. పిఠాపురం పరిసర ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు పిఠాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (పాడా) ఏర్పాటు చేయడం జరిగింది. వైద్య సదుపాయాన్ని మెరుగుపరిచేందుకు ప్రస్తుతం ఉన్న ఆసుపత్రులలో సౌకర్యాలు మెరుగుపరుస్తూ, నూతన సిబ్బందిని నియమిస్తూ, తాత్కాలిక పరిష్కారం చేపడుతూనే. అన్ని రకాల వైద్య సదుపాయాలతో 100 పడకల నూతన ఆసుపత్రి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు ఇచ్చేలా కృషి చేయడం జరిగింది. త్వరలో ఈ ఆసుపత్రి నిర్మాణం ప్రారంభం కానుంది. దశాబ్దాల కాలంగా అభివృద్ధికి నోచుకోక ఇబ్బంది పడుతున్న జగ్గయ్య చెరువు ప్రాంతాన్ని అభివృద్ధి బాట పట్టించేందుకు 10 వేల మందికి పైగా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరిచేలా దాదాపు రూ. 20 కోట్ల వ్యయంతో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రణాళికలు సిద్ధం చేసి ప్రభుత్వం నుండి ఆమోద ముద్ర వేయించడం జరిగింది. ఎన్నో దశాబ్దాల నియోజకవర్గ ప్రజల కల అయిన సామర్లకోట – పిఠాపురం రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ గారితో సంప్రదింపులు చేసి ఐఛ్ ద్వారా రూ. 759.70 కోట్లతో నిర్మాణానికి అనుమతులు తీసుకురావడం జరిగింది. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే దాదాపు 54 పైగా గ్రామాలకు రవాణా సమస్యలు మెరుగుపడతాయి. అలాగే సుద్దగడ్డ, ఏలేరు పరివాహక ముంపు ప్రాంత ప్రజల సమస్యలకు చెక్ పెట్టేలా ఆధునికరణ పనులకు అనుమతులు సాధించడం జరిగింది. ఉప్పాడ బీచ్ రోడ్డు సమస్య పరిష్కారంతో పాటుగా బీచ్ ఆధునికరణ కోసం, పిఠాపురం నియోజకవర్గంలో టూరిజం అభివృద్ధి పరిచేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసి పనులు ప్రారంభించడం జరిగింది. వీటితో పాటుగా గొల్లప్రోలు డంపింగ్ యార్డ్ సమస్య, నియోజకవర్గ త్రాగునీటి సమస్య. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల సమస్యల పరిష్కారానికి అడుగులు వేయడం జరిగింది. ఇతర రాష్ట్రాల నుండి పిఠాపురం విచ్చేసే భక్తుల సౌకర్యార్థం పిఠాపురం రైల్వే స్టేషన్ లో రైళ్లు ఆగేలా రైల్వే శాఖకు ప్రతిపాదనలు పంపించడం జరిగింది. నియోజకవర్గానికే తలమానికమైన పాదగయ క్షేత్ర ప్రాశస్త్యాన్ని ప్రతీ ఒక్కరికీ తెలియపరచాలనే ఉద్దేశంతో గతంలో ఎన్నడు లేని విధంగా దసరా, శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఉపాధి హామీ పథకం ద్వారా గత ప్రభుత్వంలో ఆగిపోయిన పనులు పునః ప్రారంభించి అభివృద్ధి కార్యక్రమాలు మొదలుపెట్టడం జరిగింది. ఇలా అన్ని రంగాల్లో పిఠాపురం అభివృద్ధే ధ్యేయంగా అడుగులు వేస్తూ, నాపై మీరు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నాను. భవిష్యత్తులో పిఠాపురం గురించి దేశవ్యాప్తంగా చర్చించేలా, పిఠాపురం అభివృద్ధి దేశానికి ఆదర్శంగా నిలిచేలా చేయాలనేదే నా ఉద్దేశం. ఈ బృహత్కార్యానికి మీ అందరి మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఆశిస్తూ... మరొకసారి మీకు మీ కుటుంబ సభ్యులకు శ్రీ విశ్వావసు నామ నూతన సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు అని లేఖలో పేర్కొన్నారు.

## గోవిందగిరిపై ఉగాది ఆస్థానం, పంచాంగ శ్రవణం తిరుచ్చి వాహన సేవలు



**రంపచోడవరం,మేజర్ న్యూస్ :** మండలంలోని గోవిందగిరిపై శ్రీవారి ఆలయంలో ఆదివారం ఉగాది ఆస్థానం, పంచాంగ శ్రవణం తిరుచ్చి వాహన సేవలు ఘనంగా నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం ఐ.పోలవరం వద్ద గోవిందగిరి పై తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవేంకటేశ్వర స్వామివారి దివ్య క్షేత్రంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఉన్నతాధికారులు ఆధ్వర్యంలో ఆలయ అధికారి నారాయణ రాజు, సిబ్బంది సహాయ సహకారాలతో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా వేద పండితులు, ఆలయ అర్చకులు విశేష పూజలు జరిపిం చారు. అలాగే ఉగాది ఆస్థానం, పంచాంగ శ్రవణం చేసి గోవిందగిరి మాడ వీధులలో తిరుచ్చి వాహనంపై స్వామి వారి తిరువీధి ఉత్సవం ఘనంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భక్తులకు మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ, డి.ఎస్.పి. జి.సాయిప్రశాంత్ దంపతులతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తి శ్రద్ధలతో ఆద్యంతం వీక్షించి స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ సందర్భంగా గోవిందగిరి శ్రీవారి సేవకులు సమన్వయకర్త నల్లమిల్లి వేంకటరామారెడ్డి మాట్లాడుతూ రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో తిరుమలలో మాదిరిగా శ్రీ వారి సేవలు జరిపించి ఈ ప్రాంత ప్రజలకు తిరుమల అనుభూతి కల్పించిన ఆలయ అధికారులు నారాయణరాజు, శివరాం, వేద పండితులు సాయిరామ్ శర్మ, అర్చక స్వాములు మణికంఠ స్వామి, పార్థస్వామి, సిబ్బంది, సేవకుల సేవను పేరుపేరున ప్రశంసించారు.

## శ్రీ శృంగార వల్లభ స్వామి దేవస్థానంలో ఘనంగా ఉగాది పూజలు

**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం తొలి తిరుపతి శృంగార వల్లభ స్వామి ఆలయంలో ఆదివారం ఉగాది ఆస్థాన పూజా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈవో వడ్డీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణ ఆచార్యుల భూ సమేత శ్రీ శృంగార వల్లభ స్వామికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. శృంగార వల్లభ స్వామి దర్శనం సర్వసుభకరమని అర్చకులు నారాయణ ఆచార్యులు తెలిపారు.భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు అనంతరం దేవస్థానం అర్చకులను గ్రామ సర్పంచి మెయిళ్ల కృష్ణమూర్తి, ఈవో వడ్డీ శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి, సత్కరించారు

# పచారీ దేవికి ప్రభుత్వ ఖర్చులతో వైద్యం అందించాలి



**– సిఐటియు డిమాండ్**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఐసిడిఎస్ మరియు జ్ఞానజ్యోతి సంస్థ అంగన్వాడిలకు ఇస్తున్న శిక్షణలో తీవ్ర గాయాలపాలైన వర్కర్ పచారీ దేవికి ప్రభుత్వ ఖర్చులతో వైద్యం అందించాలని సిఐటియు రూరల్ కన్వినర్ టి.రాజా, సిహెచ్.అజయ్ కుమార్, అంబటి రామకృష్ణలు డిమాండ్ చేశారు .ఆదివారం సిఐటియు నాయకత్వం కాకినాడ ఇన్నోదయ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దేవిని వారు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన విద్యా విధానంలో భాగంగా ప్రభుత్వం ఐసిడిఎస్, జ్ఞానజ్యోతి సంస్థ ద్వారా 120 రోజులు సర్టిఫికేట్ కోర్సు నిర్వహిస్తున్నది. ఫిబ్రవరి 18వ తేదీ నుండి 25వ తేదీ వరకూ కాకినాడ ఎపిఎస్పిలో శిక్షణ ఇచ్చినప్పుడు కూడా యూనియన్ నాయకులురాలు వాడపల్లి వీరమణి ఎడమకాలు విరిగిపోయిందనీ, మరో ఇద్దరు తీవ్ర గాయాలు పాలైనారనీ వారు తెలిపారు. ఇలాంటి ఆటలు నిర్వహించరాదని ఆనాడే యూనియన్ నాయకులు తెలియజేసినా అధికారులు పదే పదే నిర్లక్ష్యం చేయడంతో మరోసారి పచారీ దేవి గాయాల పాలయ్యారని తెలిపారు. దీనికి అధికారులే పూర్తిగా బాధ్యత వహించాలన్నారు. వర్కర్స్ ప్రమాదాలకు గురౌతున్నా అధికారుల్లో మార్పు రాకపోవడాన్ని సిఐటియు తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఇప్పటికే అదనపు పనిభారాలు, భయపెట్టడం, అవమానకరంగా మాట్లాడడం, పనిష్మెంట్లు, వేతనాల్లో కోతలు ఎక్కువయ్యాయనీ వర్కర్స్ తెలియజేస్తున్నారని, తక్షణం ఈ చర్యలు ఆపాలని సిఐటియు డిమాండ్ చేస్తుందన్నారు.

ప్రభుత్వ ఖర్చులతో వీరమణి, దేవీలకు వైద్యమందించాలి, వీరిద్దరూ కోలుకొనే వరకూ వేతనంతో కూడిన శెలవు మంజూరు చేయాలని, ప్రమాదాలకు గురి చేసే ఆటలను మానుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## అందరి జీవితాలలో సుఖ సంతోషాలు వెల్లివిరియాలి

మొదటిపేజి తరువాయి

తరపున పండితులు, కవులు, కళాకారులను జిల్లా కలెక్టర్,అతిథులు సత్కరించారు. అలాగే దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అర్చక పండితులుచక్రవర్తుల ఆనంతాచార్యులు, కల్లేపల్లి భీమశంకరప్రసాద్, పూజ్యం నాగేశ్వరరావు,సురవరపు వీర వెంకట నాగజోగసూర్యశంకర శ్రీనివాస్ లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలక్టర్ షణ్మోహన్ సగలి మాట్లాడుతూ విశ్వావసు సంవత్సరంలో జిల్లా సర్వతోముఖాభివృద్ధి చెందాలని,జిల్లా ప్రజలందరికీ మేలు కలగాలని కాంక్షించారు. జిల్లా శాంతి సౌఖ్యాతో విలసిల్లాలని ఎస్పి బిందు మాధవ్ కాంక్షించారు. అలాగే కూటమి ప్రభుత్వ సమర్ధ సుపరిపాలనలో రాష్ట్రం సుభిక్షం కావాలని ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, ఎమ్మెల్యేలు ఎన్.చినరాజప్ప, వనమాడి కొండబాబు, పంతం నానాజీ, కుడా చైర్మన్ తుమ్మల బాబు ఆకాంక్షించి జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ మానిష్ పాటిల్ దేవరాజ్, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ డివిఎస్.రమేష్ బాబు, సమాచార పౌర సంబంధాల శాఖ డీడీ డి.నాగార్జున, కాకినాడ ఆర్డీవో ఎస్.మల్లి బాబు, రాష్ట్ర రెడ్ క్రాస్ చైర్మన్ వైడీ రామారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమానికి కె.కృష్ణమూర్తి, కరక రాజబాబు వ్యాఖ్యాతలుగా వ్యవహరించి సభికులను ఆకట్టుకున్నారు.

# రూ.110.84 కోట్లతో రంపచోడవరంలో అభివృద్ధి పనులు

మొదటిపేజి తరువాయి

నిమ్మలరామానాయుడు దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది అన్నారు.నియోజకవర్గంలోని రాజ వొమ్మంగి, వైరామవరం, మారేడుమిల్లి మండలాలకు సాగునీటి కాలువలపూడికి తీత పనులు రూ50 లక్షలు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది అన్నారు. రాజవొమ్మంగి నుండి వట్టి గడ్డ వరకు 7 కిలోమీటర్ల మేర 10 లక్షల అంచనా తో పనులు ప్రారంభించడం జరిగింది అన్నారు. తద్వారా 3000 ఎకరాలకు రెండు పంటలకు నీరు అందుతుంది అన్నారు. నియోజకవర్గంలో సర్వ శిక్ష అభియాన్ ద్వారా 14 పనులకు గాను 11కోట్ల20 లక్షలు, పీఎం జన్మన్‌లో 11పనులకు 24 కోట్ల 54 లక్షలు, ఎంజిఎన్ఆర్ ఈజిఎస్‌లో 7రోడ్లకు 30 కోట్లు, ఆర్అండ్‌బిలో 15 రోడ్లకు 39కోట్ల5 లక్షలు, గోకులాలకు నియోజకవర్గంలో ఒక్కొక్క మండలానికి 30 చొప్పున 330 గోకులాలకు 6 కోట్ల 5 లక్షలు మంజూరు చేయడం జరిగింది అన్నారు. ఇవన్నీ నిర్మాణ దశలో ఉన్నాయని త్వరలోనే పూర్తి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే శిరీష దేవి అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో క్రీడాకారులు ఉన్నాక్రీడా మైదానాలు లేక క్రీడా కార్లు జాతీయ స్థాయిలోకి వెళ్ళలేకపోతున్నారన్నారు. అసెంబ్లీ లోకి వెళ్ళిన మొదటి రోజునే పోలవరం నిర్వాసితుల పరిస్థితిని వివరించడం తో రూ 100 కోట్లు ప్యాకేజీ కేటాయించి ఇవ్వడం జరిగిందన్నారు. ఎన్నికల హామీలో భాగంగారాష్ట్రంలోకూటమి ప్రభుత్వం సూపర్ 6 పథకాలు అమలు చేయాల్సి ఉండగా గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులు ఊబి లోకి నెట్టేసిందని వాటిని పూడ్చుకుంటూరావడం తో పథకాలు అమలుకు కొంత సమయం తీసుకోవాల్సి వస్తుందని ఇందు నిమిత్తం ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె అన్నారు. అనంతరం నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. తొలితగారాజవొమ్మంగిలో కొత్త అమావాస్యను పురస్కరించుకొని వందేళ్ల చరిత్ర కలిగిన శ్రీ శ్రీశ్రీ నూకాలమ్మ అమ్మవారిని ఎమ్మెల్యే శిరీషదేవి భాస్కర్ దంపతులు దర్శించుకున్నారు. అనంతరం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సాయిరాం స్వీట్స్, హెూమ్ ఫుడ్స్ ఎమ్మెల్యే శిరీష దేవి ప్రారంభించి స్వీట్లను నాయకులకు కార్యకర్తలకు అందచేశారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన అధ్యక్షులు మఠం విజయ భాస్కర్, లోతా లక్ష్మణరావు, గొల్లపూడి పెద్దిరాజు, ముప్పన కేశవ్, మోహన్ కుమార్, సావిత్రి, జెట్టి మధు, కొని రెడ్డి సత్యనారాయణ, నల్ల సత్యనారాయణ, పెద్దిరెడ్డ సత్యనారాయణ, గొల్లపల్లి కళ్యాణం, పి గంగబాబు, పాపాని శివ,సిహెచ్ శివదతరులు ఉన్నారు. స్థానిక సిఐ ఎన్ సన్యాసి నాయుడు ఆధ్వర్యంలో ఎస్సై నరసింహామూర్తి నేతృత్వంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

# ఎన్ఎస్ఆర్ షాపింగ్ మాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు



**కొవ్వూరు, మేజర్‌న్యూస్ :** వస్త్ర వ్యాపార రంగంలో దినదిన అభివృద్ధి చెందుతూ కొవ్వూరు పట్టణంలో కార్పొరేట్ స్థాయిలో వస్త్రవ్యాపారాన్ని అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని కొవ్వూరు ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం కొవ్వూరు పట్టణంలో ఎన్ ఎస్ ఆర్ షాపింగ్ మాల్ ను ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కొవ్వూరు పట్టణంలో ఎన్ ఎస్ ఆర్ షాపింగ్ మాల్ ఏర్పాటుచేసి అందరికీ అందుబాటులో ఉండే వస్త్రాలను అందించే ఓ సంస్థను ఏర్పాటు చేయడం సంతోషిదాయకమన్నారు. కొవ్వూరు పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు నాణ్యమైన వస్త్రాలను అందుబాటు ధరలతో అందించడం జరుగుతుందని, ప్రారంభ కానుకగా వెయ్యి రూపాయలు కొనుగోలు పై ప్రతి వ్యక్తి ఒక బహుమతి అందించడం జరుగుతుందన్నారు. కొవ్వూరు పట్టణం మరింత దిన దిన అభివృద్ధి చెందాలని అన్నారు ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ద్వి సభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ,జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి,కొవ్వూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దాయన రామకృష్ణ,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ సూరపనేని చిన్ని, కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు మద్దిపట్ల శివరామకృష్ణ,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సూర్యదేవర రంజిత్ కుమార్, ఆర్యవైశ్య మహాసభ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కోన శ్రీనివాసరావు,మద్దుల సత్యనారాయణ, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు మద్దుల సోమరాజు, కొవ్వూరు ఆర్యవైశ్య అధ్యక్షులు మట్టే ప్రసాద్, ఎంబిఎస్ ప్రసాద్, కంటమణి రమేష్, పరిమి హరిచరణ్, తదితర కొవ్వూరు పట్టణంలోని ప్రముఖులు పాల్గొన్నారు.

# డొక్కా సీతమ్మ సేవ సమితి ఉగాది సంబరాలు..



**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ :** ఆకలితో ఉన్న వారిని ఆదరించి కడుపు నింపిన డొక్కా సీతమ్మను ఆదర్శంగా తీసుకుని డొక్కా సీతమ్మ సేవాసమితి ఏర్పాటు చేయడం జరిగిందని సంస్థ సభ్యులు పెచ్చెట్టి కృష్ణ అన్నారు. ఆదివారం ఏలేశ్వరం పట్టణంలో విశ్వావసు నామ సంవత్సర ఉగాది సందర్భంగా డొక్కా సీతమ్మ గారి సేవాసమితి ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీచేపట్టారు. కార్యక్రమంలో ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం, విశ్వహిందూ పరిషత్, మాతృ శక్తి సభ్యులు పాల్గొన్నారు. స్థానిక బాలాజీ చౌక్ సెంటర్లో ఈ ఉగాది పచ్చడి పంపిణీ కార్యక్రమం చేపట్టారు. పలువురు ఉగాది పచ్చడి సేవించి ఆనందంవ్యక్తం చేశారు.పంపిణీ అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా వ్యర్థాలను సేవా సమితి సభ్యులు ప్రాంగణాన్ని శుభ్రం చేసి పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఏలేశ్వరం పరిసర గ్రామాల ప్రజలకు విశ్వావసు నామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. డొక్కా సీతమ్మగారి సేవ సమితి తరపున ఉగాది పచ్చడి పంపిణీ చేపట్టటం శుభదాయకమని తెలిపారు ప్రజా జీవితంలో చేదు పులుపు వగరు తీపి షడ్రుచుల మాదిరిగానే మనిషి జీవితం ముడిపడి ఉంటుందని అన్నారు.ఈ ఉగాది పండుగ అందరి జీవితాలలో సుఖ సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మొల్లిపాక నాగేంద్ర, సిరి ఫుడ్స్ కృష్ణ, సుబ్రహ్మణ్యం, పంపన బుజ్జి, కర్ర గోవింద్, నడిగట్ల వెంకన్న, వరుపులు చిన్న, ఆకుల సూరిబాబు, పాబోలు దేవి బుగత సుగుణ, అలమండ ప్రసాద్, గట్టిం రమణ, కిరీటి, గొల్ల నాగేశ్వరరావు, తిరగట్టి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# వెంకన్న అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం



**ఆత్రేయపురం, మేజర్‌న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి ఆదివారం సిద్ధాంతంకు చెందిన కసుగుర్తి వెంకటరమణ, సుగుణ సుందరి దంపతులు రూ. 1,01,116లు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు, సూపర్నెంట్ రాంబాబు స్వామివారి చిత్రపటం అందించారు.

# ఆర్థిక అభివృద్ధే లక్ష్యంగా పి-4 కార్యక్రమం




కొవ్వూరు,మేజర్‌న్యూస్ : కులాలు మతాలకు అతీతంగా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఆర్థిక అభివృద్ధిని సాధించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పి ఫోర్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం కొవ్వూరు పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి లో జరిగే పి4 కార్యక్రమానికి కొవ్వూరు నియోజకవర్గ పరిధిలోని రెండు బస్సులు బయలుదేరాయి. పిఫోర్ కార్యక్రమానికి బయలుదేరిన సభ్యులకు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మార్గ మధ్యలో ఇబ్బందులు కలగకుండా ఆహారం అల్పాహారం వాటర్ బాటిల్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన ప్రజలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని లక్ష్యంతో పిఫోర్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. దీని ద్వారా రాష్ట్రంలో పేదరికం నిర్మూలించి ప్రజలందరూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని లక్ష్యంతో రాష్ట్రప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

పి ఫోర్ కార్యక్రమానికి కొవ్వూరు నియోజకవర్గం నుండి రెండు బస్సుల నుండి ప్రజలు బయలుదేరారు.ఈ బస్సులను ఎమ్మెల్యే వెంకటేశ్వం ౕరావు, కొవ్వూరు ఆర్డీవోరాణి సుస్మిత జండా ఊపు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమని రామకృష్ణ,జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సురపనేని చిన్ని,కొవ్వూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దాయన రామకృష్ణ,సూర్యదేవర రంజిత్, అర్బన్ బ్యాంక్ అధ్యక్షులు మద్దిపట్ల శివరామకృష్ణ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కళాసాహితి ఆధ్వర్యంలో ఉగాది వేడుక




కొత్తపేట, మేజర్ న్యూస్ : విశ్వావసు నామ ఉగాది సందర్భంగా కళాసాహితి కవి సమ్మేళనం ఆదివారం స్థానిక ప్రియదర్శినీ బాల విహార్ ఆవరణలో కళాసాహితి ప్రధాన కార్యదర్శి గిడ్డి సుబ్బారావు అధ్యక్షతన ఘన ంగా నిర్వహించారు.ఈ సభకు ముఖ్య అతిథులుగా మాజీ మెజిస్ట్రేట్,ప్రముఖ కవి ఏ.ఎస్.ఆర్ పృథ్వీ,ఆంధ్రీ కుటీరం నిర్వాహకులు మధునాపంతుల సత్యనారాయణలు హాజరయ్యారు. కవులు, కవయిత్రులు ఎంతో ఉత్సాహంతో తమ కవితలు వినిపించారు.నన్నయ్య విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆచార్యులు డాక్టర్ తరపట్ల సత్యనారాయణ రాసిన యజ్ఞం కవితా సంపుటిని బెంగుళూరుకు చెందిన డాక్టర్ లింగంపల్లి మునిరాజ్ కన్నడంలోకి అనువదించిన ప్రతులను కళాసాహితి ప్రధాన కార్యదర్శి గిడ్డి సుబ్బారావు వేదికపై ఆవిష్కరించారు.ప్రముఖ శిల్పి రాజకుమార్ వడయార్ కవులందరినీ శాలువాలు,జ్ఞాపికలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో బి.వి.వి సత్యనారాయణ,అద్దేపల్లిప్రభు, అవధానుల మణిబాబు, మోకారత్నరాజు,ఎం.బాలార్జున్, నల్లా నరసింహమూర్తి, పినిపే సత్యనారాయణ, సంషోన్,వి.వి.వి.ఎస్ సుబ్బారావు,విత్తనాల వరప్రాసాద్,కాజామొహియుద్దీన్, వి.పద్మకుమారి,పిట్టా సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# డ్రీమ్స్‌లో అలరించిన ఉగాది వేడుకలు..



**ధవళేశ్వరం, మేజర్ న్యూస్ :** డ్రీమ్స్ స్కూల్లో నిర్వహించిన ఉగాది వేడుకలు అలరించాయి. తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా నిర్వహించిన ఉగాది వేడుకలు విశేషంగా ఆకట్టుకున్నాయి.. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. తెలుగు సంస్కృతి సాంప్రదాయలు ఉట్టిబడే విధంగా సాంప్రదాయ వస్త్రధారణలో విద్యార్థులు సందడి చేశారు. సాంప్రదాయ వస్త్రధారణ పోటీలు, అష్టావధాన, పంచాంగ శ్రావణ కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థినిలు స్వయంగా ఉగాది పచ్చడిని తయారు చేశారు. అనంతరం విద్యార్థులు ఉగాది పచ్చడి విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ అంగర రమేష్, ప్రిన్సిపాల్స్ వి సంధ్యా కుమారి,జి విమలా రోజి,అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## 5 సవత్సరాల కాలంలో సామర్లకోట పట్టణంలో అభివృద్ధి పనులు లేవు

ఎమ్మెల్యే రాజప్ప



**సామర్లకోట,మేజర్‌న్యూస్:** గత 5 సవత్సరాల కాలంలో సామర్లకోట పట్టణంలో ఒక్క అభివృద్ధి పనులు చేపట్టలేదని తాము చేపట్టిన అభివృద్ధి పనులను వైసీపీ నాయకులు అడ్డుకున్నారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 నెలల కాలంలో పట్టణంలో రోడ్లు,డ్రైన్ లు నిర్మించడమే కాకుండా స్టేషన్ సెంటర్ లో గడియార స్తంభం పనులు పూర్తి చేయడం జరిగిందని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. సామర్లకోట మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పలు పనులను వైసీపీ సభ్యులు అడ్డుకోవడాన్ని రాజప్ప తప్పుబట్టారు.మతం సెంటర్ లో మేజర్ డ్రైన్ పై స్లాబ్ రాళ్ళ ఏర్పాటు అంశంపై రాజప్ప మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంటుందని దాని కారణంగా డ్రైన్ పై స్లాబ్ రాళ్లు వేయాల్సి ఉందని అన్నారు.కౌన్సిల్ అడ్డుకున్నా వేరే నిధులు లేక తమ నాయకుల సొంత సొమ్ముతో పనులు పూర్తి చేస్తామని అన్నారు. వైసీపీ సభ్యులు అభివృద్ధి పనులను అడ్డుకోవడం సరికాదని రాజప్ప పేర్కొన్నారు.



శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలను జిల్లా సాంస్కృతిక మండలి ఆధ్వర్యంలో సాంప్రదాయ రీతిలో కాకినాడలో ఘనంగా నిర్వహించారు...ఆ వేడుకల దృశ్యమాలిక

# ఆరుగురు విద్యార్థులను ఇంటికి చేర్చడంలో పోలీసుల చొరవ ప్రశంసనీయం

– కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**ఆలమూరు,మేజర్‌న్యూస్ :** తల్లిదండ్రులు బడికి వెళ్ళమని మందలించడంతో ఇల్లువదిలి పారిపోయిన ఆరుగురు విద్యార్థులను జల్లెడ పట్టి వారిని పట్టుకుని ఇంటికి చేర్చడంలో పోలీసులు చొరవ ప్రశంసనీయమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. ఆలమూరు కండ్రిగ పేటకు చెందిన ఆరుగురు విద్యార్థులుఈనెల24న ఇంటినుంచి పారిపోయినప్పటికీ కుటుంబ సభ్యులు బంధుమిత్రుల వద్ద గాలించారని చివరగా ఈనెల 29న పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. అయినప్పటికీ ఫిర్యాదు వచ్చిన వెంటనే కూటమి ప్రభుత్వం తీవ్రంగా పరిగణించిందన్నారు. హెూంశాఖా మంత్రి అనిత స్వయంగా జిల్లా ఎస్పీకి ఫోన్‌చేస్తూ పిల్లలు ఆచూకీ కోసం వెంటాడారన్నారు. ఆలమూరు ఎస్సై కె.అశోక్, రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్ విద్యాసాగర్, కొత్తపేట డిఎస్పి సుంకర మురళీమోహన్ తీసుకున్న చొరవ యావత్తు రాష్ట్రాన్ని ఆకట్టుకుందన్నారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ ఈవిద్యార్థులను పట్టుకున్న పోలీసులను ప్రత్యేకంగా అభినందిస్తూ ట్విట్టర్‌లో పోస్ట్‌పెట్టడం అభినందించదగ్గ విషయ మని ఈసందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ విద్యార్థుల కదలికలను సీసీ కెమెరాల ద్వారా పోలీసులు గుర్తించి ప్రాథమికంగా ఏప



ప్రాంతానికి వెళ్లారో ఆ దిశగా గాలింపు చర్యలు చేపట్టడంవల్ల ఇంతత్వరగా వారిని పట్టుకోగలిగారన్నారు. పోలీసులు చేసిన కృషి వల్ల విద్యార్థుల కుటుంబాలు ఆనందంగా ఉండటమే కాకుండా ప్రజలందరూ ప్రశంసలు అందిస్తున్నార న్నారు. ఆదివారం ఆలమూరు పోలీస్‌స్టేషన్‌వద్ద సిఐ విద్యాసాగర్, ఎస్ఐ అశోక్‌లకు స్థానిక కుటమి నాయకుల ఆద్వర్యంలో చిరు సత్కారాన్ని నిర్వహించారు.

వారిరువురిని శాలువాలు, పూల మాలతో సత్కరించి ప్రశంసలు అందించారు. ఎమ్మెల్యే సత్యానందరావుతో పాటు కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావు ,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కె.వి సత్యనారాయణ రెడ్డి తదితర నాయకులు,కార్యకర్తలు వీరిని సత్కరించిన వారిలో ఉన్నారు.

## జీరో పావర్టీ సాధన దిశగా పి-4 -కలెక్టర్ ప్రశాంతి



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి.4 ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా నుంచి 13 బస్సులు ద్వారా ఐదు వందల మంది బయలుదేరి వెళ్లడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలియచేశారు. స్థానిక ఆనం కళా కేంద్రం ఆవరణలో విజయవాడ బయలుదేరి వెళుతున్న బస్సులకు జండా ఊపి ఎమ్మెల్సీ సోము వీర్రాజు ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి లతో కలిసి కలెక్టరు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ,పేదరికం లేని సమాజ స్థాపన ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనకు కార్యరూపం తీసుకుని వస్తున్న కార్యక్రమంలో జిల్లా నుంచి లబ్ధిదారులతో బయలు దేరి వెళ్లడం జరిగిందన్నారు. ప్రభుత్వ, ప్రజల, ప్రవేట్, పార్టనర్షిప్ పి.4 కార్యక్రమం ద్వారా భవిష్యత్తులో జీరో పావర్టీ సాధనలో పేదరికంలేని సమాజ స్థాపన దిశగా అడుగులు వేయడం జరుగుతోంది అని పేర్కొన్నారు.ఎమ్మెల్సీ, సోము వీర్రాజు, శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ,నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్, ఎస్ చిన్న రాముడు,డిఆర్ ఓ,టి. సీతారామమూర్తి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ పిడుగులమ్మతల్లి జాతర మహోత్సవాల తేదీ ఖరారు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** సంజయ్ నగర్ ప్రాంత గ్రామదేవత అయిన శ్రీ పిడుగులమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు అంగరంగవైభవంగా నిర్వహించబోతున్నట్లు రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ వమ్మి బాలాజీ, ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు బాసి రమణారెడ్డి పేర్కొన్నారు.

కాకినాడ నగరం సంజయ్ నగర్ ప్రాంత గ్రామదేవత అయిన శ్రీశ్రీశ్రీ పిడుగులమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో ఆదివారం ఉగాది పర్వదినం సంధర్భంగా త్వరలో జరగనున్న అమ్మవారి జాతరకు సుముహూర్తాన్ని ఖరారు చేశారు. ముందుగా నూతన సంవత్సరాదిని పురస్కరించుకుని ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ వమ్మి బాలాజీ మరియు ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు మరియు కూటమి పార్టీల నాయకుల సమక్షంలో అమ్మవారి జాతరకు గాను అర్చకులు తిథులను చూసి ఉత్సవాల తేదీ ఖరారు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ వమ్మి బాలాజీ మాట్లాడుతూ గత కొంతకాలంగా ఉగాది రోజునే అమ్మవారి ఉత్సవాలకు ముహూర్తం పెట్టడం జరుగుతుందని, అదే పరంపరను కొనసాగిస్తూ ఈ సంవత్సరం కూడా ఉగాది రోజునే ముహూర్తం పెట్టడం జరిగిందని తెలిపారు. మే నెల 17వ తేదీ నుండి 20వ తేదీ వరకు శ్రీ పిడుగులమ్మ తల్లి అమ్మవారి జాతర నిర్వహించేందుకు నిర్ణయించడం జరిగిందని, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు సూచనలతో దాతల సహకారంతో అమ్మవారి జాతర ఉత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించేవిధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

అనంతరం ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు సరగడ రమణ మాట్లాడుతూ కూటమి పార్టీల నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన ఈ జాతర మహోత్సవాలను దిగ్విజయంగా జరిపించేందుకు ప్రతిఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు పలివెల బాబ్జి, జొన్నా వెంకన్న, యలమంచిలి శ్రీను యాదవ్, ఎస్.కె బాషా, వమ్మి దుర్గా శంకర్, గురుసు ఆదిబాబు,చిరంజీవి, పి.దొరబాబు, గాలి దుర్గారెడ్డి, మరపురెడ్డి శ్రీనివాస్, మరపురెడ్డి ధర్మరాజు, అల్లం గోవిందు, వమ్మి శ్రీసాయి, మంగం వెంకటరావు, మల్లిపూడి రామకృష్ణ, సప్పా కుమార్, వి.శేఖర్, జగదీష్ చౌదరి, ఆకేటి గోవిందు, వి.రాజు, కుప్పిలి శంకర్, పరిమి వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# కళాసాహితి ఆధ్వర్యంలో ఉగాది వేడుక



**కొత్తపేట,మేజర్‌న్యూస్ :** విశ్వావసు నామ ఉగాది సందర్భంగా కళాసాహితి కవి సమ్మేళనం ఆదివారం స్థానిక ప్రియదర్శినీ బాలవిహార్ ఆవరణలో కళాసాహితి ప్రధాన కార్యదర్శి గిడ్డి సుబ్బారావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.

ఈ సభకు ముఖ్య అతిథులుగా మాజీ మెజిస్ట్రేట్,ప్రముఖ కవి ఏ.ఎస్.ఆర్ పృథ్వి,ఆంధ్రీ కుటీరం నిర్వాహకులు మధునాపంతుల సత్యనారాయణలు హాజరయ్యారు.కవులు, కవయిత్రులు ఎంతో ఉత్సాహంతో తమ కవితలు వినిపించారు.నన్నయ్య విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆచార్యులు డాక్టర్ తరపట్ల సత్యనారాయణ రాసిన యజ్ఞం కవితా సంపుటిని బెంగుళూరుకు చెందిన డాక్టర్ లింగంపల్లి మునిరాజ్ కన్నడంలోకి అనువదించిన ప్రతులను కళాసాహితి ప్రధాన కార్యదర్శి గిడ్డి సుబ్బారావు వేదికపై ఆవిష్కరించారు. ప్రముఖ శిల్పి రాజకుమార్ వడయార్ కవులందరినీ శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బి.వి.వి సత్యనారాయణ, అద్దేపల్లి ప్రభు, అవధానుల మణిబాబు, మోకా రత్నరాజు, ఎం.బాలార్జున్, నల్లా నరసింహమూర్తి, పినిపే సత్యనారాయణ, సంషోన్, వి.వి.వి.ఎస్ సుబ్బారావు, విత్తనాల వరప్రసాద్, కాజా మొహియుద్దీన్, వి.పద్మకుమారి, పిట్టా సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం కల్పించాలి

### – బిజెపి జిల్లా అధ్యక్షుడు బిక్కిన



**కాకినాడ రూరల్, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రజా ప్రయోజన పథకాలపైప్రజలలో విస్తృత ప్రచారం కల్పించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని బిజెపి కాకినాడ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు సూచించారు.ఆదివారం స్థానిక జిల్లా బిజెపి కార్యాలయంలో కాకినాడ రూరల్ మండలం బిజెపి సీనియర్ నాయకులు,జిఎస్ఆర్ కన్స్ట్రక్షన్స్ అధినేత గీసాల శ్రీనివాసరావు కేంద్ర ప్రభుత్వ పథకాలతో ప్రత్యేకంగా రూపొందించిన క్యాలెండర్ను విశ్వేశ్వరరావు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అన్ని వర్గాల వారికి సంబంధించిన ప్రయోజనకరమైన పథకాలను రూపొందించడం జరిగిందని అన్నారు. క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు ఈ పథకాలు చేకూరాలంటే దీనిపై వారికి పూర్తి అవగాహన కల్పించవలసిన బాధ్యత ప్రతి బిజెపి కార్యకర్తపై ఉందని స్పష్టం చేశారు.

ఈ క్యాలెండర్ను రూపొందించిన గీసాల శ్రీనివాసరావును ఆయనప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా గంగనాపల్లి పంచాయతీ వర్క్స్ కమిటీ ఛైర్మన్ గీసాల మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెడుతున్నప్పటికీ ప్రజలకందుతున్న పథకాలను ఇవి కేంద్ర బిజెపి ప్రభుత్వం అందజేసే పథకాలని వివరించడంలో మరింత శ్రద్ధ వహించవలసిన అవసరం ఉందని అన్నారు. అలాగే మరికొన్ని పథకాలపై ప్రజలకు పూర్తి అవగాహన లేక అనేకమంది అవకాశాలను అందిపుచ్చుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని తాను కేంద్ర ప్రభుత్వ పథకాలపై కేలండర్ రూపొందించడం జరిగిందని తెలిపారు.భవిష్యత్తులో ఈ పథకాలపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ప్రజలకు అవగాహన కలిగించే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పిఠాపురంలో క్రైస్తవ సంఘాల శాంతి ర్యాలీ

### – పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి సంతాపంగా శాంతి ర్యాలీ



**పిఠాపురం,మేజర్‌న్యూస్:** పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి సంతాపం గా ఆంధ్ర బాప్టిస్ట్ సెంటినరీ చర్చ్, బేతెస్థా బాప్టిస్ట్ చర్చ్, ట్రినిటీ లూథరన్ చర్చ్ సంయుక్తంగా పిఠాపురం బాప్టిస్ట్ ఫీల్డ్ కౌన్సిల్ ఆధ్వర్యంలో... క్రైస్తవ సంఘాలు శాంతి ర్యాలీ నిర్వహించాయి. ఈ ర్యాలీ పిఠాపురం ఆర్టీసీ బస్టాండ్ నుండి స్థానిక ఉప్పాడ సెంటర్ సర్కిల్ వరకు ప్లకార్డుల ప్రదర్శనతో సాగింది. ఈ సందర్భంగా పలువురు సంఘ కాపరులు మాట్లాడుతూ... బ్రదర్ ప్రవీణ్ పగడాల జీవితం సామాన్యమైనది కాదని, నిరంతరం క్రైస్తవుల ఉన్నతి కొరకు పాటుపడ్డారని, నిజాన్ని నిర్భయంగా చెప్పగలిగిన ధీరుడని, ధీరుడు ఎప్పుడు భద్రత కోసం ఎదురుచూడడని, ఒంటరిగానే తిరిగేవాడని, అయన సంఘం పట్ల సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించిన వ్యక్తి అని, ప్రవీణ్ పగడాల కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నామన్నారు. యెహోవా భక్తుల మరణము ఆయన దృష్టికి విలువగలదని, యేసు శిష్యునిగా మాదిరి చూపించి, ఆయన పరిచర్యను నమ్మకముగా ముగించిన సేవకులు పాస్టర్ ప్రవీణ్ పగడాల జీవితమును బట్టి స్తుతిస్తున్నామని, సమాజం యెడల క్రైస్తవ కర్తవ్యమును జ్ఞాపకం చేసిన ఆయన జీవితమును బట్టి ప్రభువును ఘనపరచుటకు ఏర్పాటుచేసిన శాంతి ర్యాలీలో పాల్గొని సాక్షులుగా నిలబడుటకు సంతోషించుచున్నామని, నిజం నిలకడ మీద తెలుస్తుందన్నది ప్రతి ఒక్కరు గుర్తించాలని తెలిపారు. ఈశాంతి ర్యాలీలో పలు క్రైస్తవ సంఘాల కాపరులు, సంఘ సభ్యులు క్రైస్తవులు పాల్గొన్నారు.

# పాస్టర్ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి




**రావులపాలెం, మేజర్‌న్యూస్ :** రావులపాలెంలో జాతీయ రహదారిలో అనుమానాస్పదంగా మృతి చెందిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణ చేయాలని రావులపాలెం మండలంలో చుట్టూ ప్రక్కల గ్రామ క్రైస్తవ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గ్రామంలో ఆదివారం పాస్టర్ల ఐక్య సహవాసము ఆధ్వర్యంలో సభ్యులంతా కలిసి నిరసన చేపట్టి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో అనుమానాలను కలిగిస్తున్న పాస్టర్ ప్రవీణ్ కుమార్ మృతిని రోడ్డు ప్రమాదంగా చూడకుండా అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలని కోరారు. ప్రవీణ్ పగడాల కుటుంబానికి న్యాయం చేయాలని, ఆయన చనిపోవడానికి గల కారణాలను కనిపెట్టి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో క్రైస్తవులపై అనేక దాడులు జరుగుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం కలుగజేసుకుని క్రైస్తవులపై జరుగుతున్న దాడులను నిలిపివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని సంఘాల పాస్టర్లు, సంఘ పెద్దలు, యూత్ సభ్యులు, మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ధనాయమ్మ అమ్మవారికి మంగళ సూత్రాలు బహుకరణ



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని పేరవరం గ్రామంలో వేంచేసి దానయమ్మ అమ్మవారికి ఆదివారం ఉగాది పర్వదినం సందర్భంగా గ్రామా నికి చెందిన దాసరి రామా ంజనేయులు, అనంత లక్ష్మి దంపతులు అమ్మవారికి సుమా రు 60 వేల రూపాయల విలువైన బంగారు మంగళసూత్రాలను సమ ర్పించారు. అర్చకులు అమ్మ వారికి అలంకరించారు. వివిధ ప్రాం తాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు అమ్మ వారిని దర్శించుకున్నారు. వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

# సీతానగరంలో పల్లె పండుగ, ఉగాది పంచాంగ శ్రవణం

– పల్లెల అభివృద్ధి కోసమే పల్లె పండుగ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు అజెండా అని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. ఆదివారం సీతానగరం గ్రామంలో నిర్వహించిన పల్లె పండగలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముందుగా గ్రామస్తులందరూ సాంప్రదాయ వస్త్రధారణలో మంగళ వాయిద్యాలతో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు ఘన స్వాగతం పలికారు. గ్రామంలో 60 లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంట్ రోడ్లు ప్రారంభోత్సవం చేశారు. ఉగాది పండుగ పురస్కరించుకుని సుబ్రమణ్య స్వామి గుడి వద్ద వేద పండితుల ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం నిర్వహించి 12 రాశుల వారి జాతక ఫలాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమం సమానంగా ముందుకు నడిపిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈరోజు పల్లె పండుగ, ఉగాది పంచాంగ శ్రవణం అమరావతిలో ముఖ్యమంత్రి గ్రామాల్లో ఎమ్మెల్యేలు నిర్వహిస్తున్నారని అందులో భాగంగా ఈరోజు సీతానగరంలో ఈ కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగిందని ముఖ్యంగా దీని ఉద్దేశం పేద ప్రజలను ఆర్థికంగా ముందుకు నడిపించాలని పి ఫోర్ కార్యక్రమం తీసుకున్నామని ముందుగా సీతానగరం గ్రామం నుండి ఐదుగురిని ఎంపిక చేసి గ్రామస్తుల సహకారంతో ప్రభుత్వ సహకారంతో వారికి అన్ని విధాల ఆర్థిక వనరులను సమకూర్చి వారిని పేదరికం నుండి దూరం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఇక్కడినుండే ప్రారంభిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, పోతుల మోహనరావు, జీను మణిబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, వేములకొండ జోగారావు, బొల్లంరెడ్డి రామకృష్ణ, మండపాక అప్పన్న దొర, పంచాయతీరాజ్ డి ఈ ఉమాశంకర్, జేఈ నారాయణ మూర్తి, ఎండిఓ చంద్రశేఖర్, ముత్యాల సత్యనారాయణ, కోడూరి సత్యనారాయణ, కాకర్ల కృష్ణాజి, తాతినేని నాగేశ్వరరావు, ఈర్పిన శ్రీను, కుదప మురళి, పిండి రెడ్డమ్మ, ఆత్మకూరి వెంకటకృష్ణ, గూ డపాటి సత్యనారాయణ అధిక సంఖ్యలో సీతానగరం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో ఉగాది సంబరాలు



పిఠాపురం, మేజర్ న్యూస్ : శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పిఠాపురం స్థానిక ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు పిఠాపురం ఇంచార్జి మర్రెడ్డి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో... పిఠాపురం స్థానిక మున్సిపల్ కళ్యాణ మండపం నందు ఘనంగా నిర్వహించారు. ఈ ఉగాది సంబరాలలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, కౌడా చైర్మన్ తుమ్మల బాబు, తోట సుధీర్, మాజీ ఎమ్మెల్యే పెండెం దొం`బాబు ముఖ్య అతిథులుగా పాల్గొని ఉగాది వేడుకలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు అందరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో మరియు అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని పూజలు చేసి ఉగాది పంచాంగ శ్రవణం నిర్వహించారు.

వందమందికి పైగా బ్రాహ్మణోత్తములకు శాలువాలు కప్పి సన్మానించి జ్ఞాపికలు అందించారు. అక్కడి వారికి పంచాంగ పుస్తకాలు అందించారు. ఉగాది పచ్చడి, పులిహోర చక్రపొంగలి వంటి ప్రసాదాలు పంచి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై దర్యాప్తు చేపట్టాలి

– క్రైస్తవ సంఘాల డిమాండ్



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేటలో క్రైస్తవ సంఘాలు రోడ్డు ఎక్కాయి. ఇటీవల పాస్టర్ ప్రవీణ్ పగడాల కొంతమూరు వద్ద అనుమానాదస్పద మృతికి సంబంధించి పూర్తిస్థాయిలో దర్యాప్తు దర్యాప్తు చేసి, నిజ నిర్ధారణ చేయాలని కోరుతూ ఆదివారం సాయంత్రం జగ్గంపేటలో శాంతి ర్యాలీ నిర్వహించారు. జగ్గంపేట పాస్టర్ ఫెలోషిప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ ర్యాలీ నిర్వహించారు.

ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున అన్ని చర్చిలో పాస్టర్లు, సంఘ సభ్యులు క్రైస్తవ భక్తులు, దళిత సంఘం నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. జగ్గంపేట దేవి సెంటర్ నుండి కాకినాడ రోడ్డు ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద మానవహారం నిర్వహించి. కొవ్వొత్తులు కాకడాలతో ప్రదర్శన నిర్వహించారు. ప్రవీణ్ పగడాల మృతిపై అనుమానాలను నివృత్తి చేసి పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి నిజ నిర్ధారణ చేయాలన్నారు. వుయ్ వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు చేస్తూ ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు.దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని చర్యలు చేపట్టాలని కోరారు.

# స్వామిజీచే కోటి స్తోత్ర పారాయణ సమర్పణ



**కాకినాడ, మేజర్న్యూస్ :** మహిమాన్వితులు కలియుగ కల్పవృక్షముగా ప్రసిద్ది నొందిన శ్రీ రఘోత్తమ తీర్థ స్వామీజీ ఆశ్రమ స్వీకారదినోత్సవ సందర్భంగా వారి స్తోత్రాన్ని కోటి సార్లు పారాయణ చేసి శ్రీ సత్యాత్మ తీర్థుల ద్వారాసమర్పణ చేసే కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మధ్వ పురోహితులు యాతగిరి మద్వేష్ కోరారు. ఉగాది పర్వదిన సందర్భంగా స్థానిక గోడారిగుంట జర్నలిస్టు కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ రామా సహిత సత్యదేవ మందిర ప్రాంగణంలో శ్రీ విశ్వవసు నూతన సంవత్సర సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఉత్తరాది మఠాధిపతులు శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ నామస్మరణతో భక్తులందరికీ పేరున గోత్రనామాలతో విశేష పూజా కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా మద్వేష్ మాట్లాడుతూ ఉత్తరాదిమఠ పరంపరలో వచ్చిన శ్రీ రఘోత్తమ తీర్థుల స్వామీజీ హయాంలో ఉత్తరాది మఠం ఎంతో ఆధ్యాత్మిక సమున్నత స్థానం చేరుకోవడమే కాక మఠ నిర్వహణ లోని అనేక మార్పులకు శ్రీకారం చుట్టి మఠ ప్రతిష్టను మరింతగా పెంచారని కీర్తించారు. అటువంటి మహనీయుల స్తోత్రం పారాయణ కార్యక్రమాన్ని పండితులు మరియు భక్తులందరిచేత కోటి సార్లు పారాయణ జరిపించాలన్న సంకల్పం చేశారని మద్వేష్ చెప్పారు.గురువుల ఆదేశానుసారం దేశవ్యాప్తంగా శ్రీ రఘోత్తమ తీర్థుల స్తోత్రపారాయణ కార్యక్రమం విజయవంతంగా పూర్తిచేసారని శ్రీరంగ క్షేత్రంలో శ్రీ రఘోత్తమ తీర్థుల కరకములచే ప్రతిష్ఠించబడిన బావబోధ ఆంజనేయ స్వామిగా ప్రసిద్ధి చెందిన వారి సన్నిధిలో శ్రీ సత్యాత్మ తీర్థులచే కోటి స్తోత్ర పారాయణ సమర్పణ కార్యక్రమం నిర్వహిస్తున్నారని మద్వేష్ చెప్పారు. ఉగాది సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామివారికి తమలపాకు పూజతో పాటు విశేష పూజా కార్యక్రమాలు పుష్పాలంకరణ నిర్వహించారు భక్తులందరికీ తీర్థప్రసాదవితరణ కార్యక్రమం చేశారు. కార్యక్రమంలో మందిర వ్యవస్థాపకులు డాక్టర్ పరశురామ్, తుంగమణి, మౌనిక, రమామణి, రఘోత్తమతో పాటు పలువురు పాల్గొన్నారు.

## జె.కొత్తూరు బలబద్రపురం బీటీ రోడ్డు శరవేగంగా సాగుతున్న పనులు

– పనులు పరిశీలించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** గత వైసీపీ ప్రభుత్వంలో చెరువులను తలపించిన రోడ్లకు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మోక్షం కలిగింది. ముఖ్యంగా జగ్గంపేట నియోజకవర్గం లో గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి రోడ్లను తారు రోడ్లు గాను, సిమెంట్ రోడ్లు కోట్లాది రూపాయలతో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సారధ్యంలో పనులు సాగుతున్నాయి. ముఖ్యంగా రాజుపాలెం, రామవరం రోడ్డు, రాజపూడి, మన్యం వారి పాలెం రోడ్డు, జే కొత్తూరు, బలబద్రపురం రోడ్డు పనులు శరవేగంగా సాగుతున్నయి. ఆదివారం కొత్తూరు బలబద్ర పురం రోడ్డు పనులను పరిశీలించి నాణ్యత ప్రమాణాలతో ఎక్కడ రాజీ లేకుండా రోడ్డు పనులు పూర్తి చేయాలని అధికారులు ఆదేశించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, జీను మణిబాబు, చల్లా రామ్మూర్తి, పంచాయతీరాజ్ డిఇ ఉమ శంకర్, జె ఇ నారాయణమూర్తి, ఎంపీడీవో చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అలంకారబ్రహ్మ శంకరమంచికి ఉగాది సన్మానం..



**ధవళేశ్వరం, మేజర్ న్యూస్ :** రాజమండ్రి పార్లమెంట్ ఎంపీ దగ్గుపాటి పురందరేశ్వరి ఈ రోజు ఉగాది సందర్భంగా జైన్ రోడ్డు ఎస్వి ఫంక్షన్హాల్లో ఉదయం పంచాంగ శ్రవణం. అనంతరం సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సన్మాన కార్యక్రమంలో భాగంగా అలంకార బ్రహ్మగా బిరుదు పొందినధవళేశ్వరం శ్రీ బాలా త్రిపురసుందరి ఉమాగస్తేశ్వర స్వామి ఆలయ అర్చకులు శంకరమంచి విశ్వనాధ శర్మకు విశ్వవసు నామ సంవత్సర ఉగాది మహోత్సవంలో భాగం గా దగ్గుపాటి పురంధేశ్వరి సన్మానం చేసారు...

## ఒకే ప్రాంతంలో అభివృద్ధి పనులపై కౌన్సిల్లో అభ్యంతరం



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం శనివారం మున్సిపల్ చైర్మన్ గంగిరెడ్డి అరుణ కృష్ణ మూర్తి అధ్యక్షతన జరిగింది..ముందుగా జరిగిన జీరో అవర్లో సభ్యులు వారా పాప మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ముగిసినా జగన్ కాలనీలో గల రాజశేఖర రెడ్డి విగ్రహానికి ముసుగు తొలగించక పోవడం ఏమిటని ప్రశ్నించారు.. వైస్ చైర్మన్ ఉబా జాన్ మొజాస్ మాట్లాడుతూ కాలనీ కి జగన్ కాలనీ గా నామకరణం చేయడం జరిగిందని అయితే ఎన్నికల కోడ్ కారణంగా వాటిని తొలగించారని వాటిని వెంటనే పునరిద్ధరించాలని అధికారులకు సూచించారు.. అనంతరం అజెండాలో అంశాలపై వైసీపీ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ 13..35..37.38.55 అంశాలను వాయిదా వేయాలని వైస్ చైర్మన్ ఉబా జాన్ మొజాస్ ..నేతల హరిబాబు..ఆవాల లక్ష్మీనారాయణ తదితర మెజార్టీ కౌన్సిలర్లు పేర్కొన్నారు.. దీనిపై టీడీపీ సభ్యులు బలుసు వాసు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ మఠం సెంటర్ లో మేజర్ డ్రైన్ లో సిల్ట్ తీసిన అనంతరం డ్రైన్ పై స్లాబ్ రాళ్లు వెయ్యాల్సిన అవసరం ఉందని డ్రైన్ అలా వదిలి వేయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు..దీనిపై వైస్ చైర్మన్ మోజెస్ అభ్యంతరం వ్యక్తం చేస్తూ తాము పేర్కొన్న అంశాలను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించి సమావేశం నుండి వైసీపీ సభ్యులు వెళ్లిపోయారు.సమావేశంలో కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరిపించండి




**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** క్రైస్తవ బోధకుడు పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మృతి పై న్యాయవిచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ క్రైస్తవ సంఘాలు, ఏపీ మహిళా సమైక్య ప్రజా సంఘాలు, ఆధ్వర్యంలో అంబేద్కర్ పార్క్ వద్ద నుండి పాత ఎల్ఐసి బిల్డింగ్ రోడ్ మిథుగ జయశ్రీ హాస్పిటల్ జంక్షన్ వద్దకు చేరుకొని, కళా వెంకట్రావు సెంటర్‌కు చేరుకొని కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పారా సంస్థ డైరెక్టర్ ఫాదర్ థామస్ పల్లిధానం, పాస్టర్ మధుబాబు మాట్లాడుతూ పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతిపై గత మూడు రోజులగా ఉమ్మడి రాష్ట్రంలో ఆందోళనలు జరుగుతున్నాయని పాస్టర్ కుటుంబీకులతో పాటు దేశంలోని క్రైస్తవులకు, సంఘాలకు అనేక అనుమానాలు ఉన్నాయని, ఈ అనుమానాలను నివృత్తి చేయవలసిన అవసరం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని, దీనిపై ముఖ్యమంత్రి నిష్పక్షపాతమైన విచారణ జరిపించాలన్నారు. పాస్టర్ నోవా ఎనర్ది మాట్లాడుతూ న్యాయం జరగకపోతే అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించడానికి వెనుకడుగు వేయమని ఇప్పటికే ఈయన మరణం ప్రపంచాన్ని కదిలించిందని, త్వరగా విచారణ వేగవంతం చేయాలనీ కోరారు. పాస్టర్ నెల డేవిడ్ మాట్లాడుతూ ప్రవీణ్ పగడాల మృతిపై ప్రభుత్వం వెంటనే పోస్టుమార్టం రిపోర్ట్ ను బయటపెట్టి న్యాయ విచారణ జరిపించాలని కోరారు.

ఫాదర్ బాలరాజు మాట్లాడుతూ క్రీస్తు శాంతి మార్గాన్ని చూపిన విదంగా అన్ని సంఘాలు భక్తులు శాంతియుతంగా ప్రవీణ్ పగడాల మృతి పై న్యాయ విచారణ చేసి న్యాయం చేయాలనీ కోరుతూ కొవ్వత్తుల ర్యాలీ శాంతియుతంగా జరిపినందుకు అభినందిస్తూ, మృతి చెందిన పాస్టర్, ప్రవీణ్ పగడాల ఆత్మకు శాంతి, కుటుంబనికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంనకు పాస్టర్‌లు పమ్మి అమృతరావు, వి.సువర్ణ రాజు, ఫాదర్ సింహ రాయల్, పాస్టర్ కప్పల డామియాన్ ఇజ్రాయల్, పాస్టర్ తిమోతి, పాస్టర్ షారోన్, బెనర్జీ, కొనాల మనోహర్, పాస్టర్ యాకోబు, నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుండి క్రైస్తవ పెద్దలు, దళిత సంఘాలు, ప్రజా సంఘాలు, సామాజిక కార్యకర్తలు, స్వచ్ఛందం సంస్థలు భారీ ఎత్తున యువతి యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ కుక్కుటేశ్వర స్వామి దేవస్థానంలో ఉగాది పంచాంగ శ్రవణం

**– ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా ఎస్పీ బిందు మాధవ్ దంపతులు**

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** శ్రీ కుక్కుటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా పంచాంగ శ్రవణ కార్యక్రమము బ్రహ్మశ్రీ ద్విబాష్యం సుబ్రహ్మణ్యం శర్మ వారిచే నిర్వహించడం జరిగిందని ఆలయ ఈవో మరియు సహాయ కమిషనర్ కాట్నం జగన్మోహన శ్రీనివాస్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉగాది పంచాంగ శ్రవణం, వేద ఆశీర్వచనం అనంతరం వేద పండితులకు, అర్చకులకు, గౌరవ సంభావన అందజేశారు. సదరు కార్యక్రమములో దేవస్థానం అర్చకులు, వేదపండితులు ఆలయ సిబ్బంది, భక్తులు, పురప్రజలు పాల్గొన్నారు. కాకినాడ జిల్లా ఎస్పీ పి. బిందు మాధవ్ దంపతులు... శ్రీ విశ్వావసు నామ ఉగాది పురస్కరించుకొని శ్రీ కుక్కుటేశ్వర స్వామి వారి దేవస్థానమునం పిఠాపురం (పాదగయా క్షేత్రం)లో శ్రీ స్వామి వార్ల, శ్రీ అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం హెూమం నందు పాల్గొన్నారు. ఎస్పీ బిందు మాధవ్ దంపతులకు వేద ఆశీర్వచనం అనంతరం... దేవస్థాన సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ వారికి శేష వస్త్రాలు, స్వామి వారి చిత్ర పటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.






# నిరుపేదలకు అండగా ఎమ్మెల్యే మిరియాల శిరీష భాస్కర్

**– లక్ష్మీపురం పంచాయతీలో 78,870, రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ**



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం లక్ష్మీపురం పంచాయతీ బూరుగువాయి తండా గ్రామంలో బోడ లింగయ్య నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి ఇంటి పెద్ద గత కొన్ని రోజుల క్రితం యాక్సిడెంట్ కారణంగా కాలు విరిగిపోయింది. దాంతో ఆ కుటుంబం చాలా ఇబ్బందులకు గురైంది. ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం బోడా లింగయ్య లక్ష్మీపురం పంచాయతీ తెలుగుదేశం పార్టీ కమిటీని సంప్రదించగా ఈ విషయాన్ని ఎమ్మెల్యే మిర్యాల శిరీష భాస్కర్ కి తెలియజేసిన వెంటనే వారు స్పందించి బోడ లింగయ్య వద్ద ఉన్నటువంటి ఆసుపత్రి బిల్లులు తమ వద్దకు తెప్పించుకొని ముఖ్యమంత్రి వద్దకి పంపించి నిరుపేద కుటుంబానికి చెందిన బోడ లింగయ్యకు సహాయం చేయాలని వారు తెలియజేశారు. వారు వెంటనే స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా చెక్కు పంపించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మధు మాట్లాడుతూ రంపచోడవరం నియోజకవర్గం ప్రజలకి ఏ అవసరం వచ్చినా అందుబాటులో ఉంటూ వారి అవసరాలు తీర్చడంలో ఎమ్మెల్యే ముందు ఉంటున్నారని లక్ష్మీపురం పంచాయతీ నుంచి ఏ సమస్యను తెలియజేసినప్పటికీ వెనువెంటనే స్పందిస్తూ సమస్య పరిష్కరిస్తున్నటువంటి ఎమ్మెల్యే మిర్యాల శిరీష భాస్కర్‌కి లక్ష్మీపురం పంచాయతీ తెలుగుదేశం పార్టీ కమిటీ తరఫునుంచి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ చెక్కు పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులు ఉండేటి వెంకన్న, ఉండే రమేష్ సూర్యం, తేజావత్ బిక్షం, గూగుల్ శ్రీను, చందు, వాసంశెట్టి రామకృష్ణ, మూర్రం నాగరాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భీమేశ్వర ఆలయంలో ఉగాది పర్వదినం పంచాంగ శ్రవణం



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** శ్రీ కుమార రామ భీమేశ్వర ఆలయంలో ఆదివారం రోజున శ్రీ స్వామివారి దేవస్థానం నందు నూతన సంవత్సరాది(ఉగాది పర్వదినం) సందర్భంగా పంచాంగ శ్రవణ కార్యక్రమము నిర్వహించడం జరిగినది. అనంతరం శ్రీయుత కమీషనర్, దేవాదాయ శాఖ, గొల్లపూడి వారి ఆదేశముల ప్రకారం వేద పండితులకు, అర్చకులకు నూతన వస్త్రములు, పళ్ళ,రూ.10,116/- లు చెక్ ల ద్వారా గౌరవ సంభావన ఆలయ అధికారి బళ్ల. నిలకంఠం అందజేశారు. తదనంతరం మహాశివరాత్రి ఉత్సవములు 2025 సందర్భముగా సహకరించిన దాతలు, సేవసంఘం వారికి ఆలయ అధికారి చిరు సత్కారం చేసి, శ్రీస్వామివారి ప్రసాదములు అందజేసినారు. మరియు వేసవి కాలం దృష్ట్యా దేవాలయం వెలుపల మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయడమైనది. సదరు కార్యక్రమములో దేవస్థానం అర్చకులు, వేదపండితులు ఆలయ సిబ్బంది మరియు దేవస్థానం మాజీ చైర్మన్ కంటే జగదీష్ మోహన్ ( బాబు ) భక్తులు, పురప్రజలు పాల్గొన్నారు.

## ఉగాది రోజున ఆలయాల్లో ప్రత్యేక పూజలు

**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్:** శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉగాది పర్వత దినాన్నిపరిష్కరించుకొని మండలంలోని ఆలయాలు భక్తులతో కిటకిటలు ఆడాయి. రాజవొమ్మంగి వెంకటేశ్వర స్వామి ఆలయం, స్థానిక్ షిరిడి సాయిబాబా ఆలయం, రామాలయం, ఆంజనేయ స్వామి ఆలయాలులో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. పురోహితులు భక్తులకు గోత్ర నామాలు చదివి తీర్థ ప్రసాదాలు అందచేయడం జరిగింది. కొన్ని ఆలయాల్లో పురోహితులు పంచాంగ శ్రవణం పఠించారు.



# రంజాన్ శుభాకాంక్షలు

**– మార్చి 31 సోమవారం ప్రభుత్వ సెలవు దినం... పీజీఆర్ఎస్ 'మీ కోసం" నిర్వహించడం లేదు**
**– జిల్లా కలెక్టర్ ప్రశాంతి**

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** రంజాన్ పండుగా సందర్భంగా, ముస్లిం సోదర సోదరీమణులకు వారి కుటుంబ సభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియ చేస్తూ జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. తోటి వారికి , పేద వారికి మనకు ఉన్న దాంట్లో సహాయం చేసే గొప్ప దాన గుణాన్ని చాటే పండుగ రంజాన్ అన్నారు. దాతృత్వానికి ప్రతీకగా నిలిచే రంజాన్ మాస ఉపవాస దీక్షలు నియంత్రణా సాధ్యం చేసే గొప్ప సందేశం ఇవ్వడం జరిగిందన్నారు.

రంజాన్ పండుగ సందర్భంగా అందరీ ముస్లిం సోదర కుటుంబాలకి శుభాకాంక్షలు తెలియ చేశారు. మార్చి 31 రంజాన్ సందర్భంగా ప్రభుత్వ శెలవు దినమును పురస్కరించుకుని పిజిఆర్ఎస్ – మీ కోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అర్జీలను స్వీకరించే జిల్లాకలెక్టరేట్ కార్యాలయంలో, రెవెన్యు డివిజనల్ ,మునిసిపల్, మండల స్థాయిలో "మీ కోసం" కార్యక్రమం నిర్వహించడం లేదని తెలియ చేశారు.కావున జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని, వ్యయ ప్రయాసలకోర్చి రావద్దని కలెక్టరు ప్రశాంతి తెలియచేశారు.

# గంగాలమ్మ అమ్మవారికి వెండి కిరీటం బహూకరించిన 'పిల్లి' దంపతులు





**– రూ.6 లక్షల విలువైన వెండి కిరీటం, చెవి కమ్మలు బహూకరణ**

**కాకినాడ రూరల్,మేజర్‌న్యూస్ :** దైవ సంకల్పం లేనిదే మానవ ప్రయత్నాలు విజయవంతం కావని.. తన వంతుగా అమ్మవారికి ఇలా కిరీటం ఇవ్వడం తన పూర్వజన్మ సుకృతముగా కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే 'పిల్లి' దంపతులు తెలిపారు. వాకలపూడి గ్రామంలో వెలిసిన శ్రీ గంగాలమ్మ అమ్మవారికి కో–ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి దంపతులు రూ.6 లక్షల విలువైన 4.5 కేజీల వెండి కిరీటం, చెవి కమ్మలు ఆలయ కమిటీ సమక్షంలో కుటుంబ సభ్యులతో కలసి అమ్మవారికి అలంకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మనిషి ఎదుగుదలకు ఆధ్యాత్మికం ఎంతో అవసరమని.. ఇటువంటి పూజా కార్యక్రమాలు మన సంప్రదాయాల గొప్పతనాన్ని గుర్తుచేస్తాయని, ఇది భక్తుల భక్తి, విశ్వాసం, మరియు సమర్పణకు ప్రతీక అని అన్నారు. ఆలయం నిర్మించే సమయంలో గ్రామస్తులు, ఆలయ కమిటీ వారు తమను ఆహ్వానించడం జరిగిందని, అమ్మవారికి వెండి కిరీటం అందజేస్తామని తమ కుటుంబ సభ్యులందరూ మాట ఇవ్వడం జరిగిందని, అందులో భాగంగానే కిరీటం, చెవి కమ్మలు అమ్మవారికి అలంకరించడం జరిగిందన్నారు. నూతనంగా నిర్మించిన ఆలయం కేవలం భవనం మాత్రమే కాదు, భక్తుల ఆధ్యాత్మిక జీవితానికి మార్గదర్శనం కూడా అని, ఈ వెండి కిరిటం అమ్మవారి పట్ల భక్తుల ప్రేమను ప్రతిబింబిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన కమిటీ సభ్యులు మాతా లక్ష్మణ్, గింజల శ్రీనివాసరావు ను పిల్లి దంపతులు సత్కరించారు. తొలుత జాతర సందర్భంగా నూకాలమ్మ అమ్మవారి ఆలయానికి విచ్చేసిన పిల్లి సత్యనారాయణ మూర్తి, అనంతలక్ష్మి దంపతులకు, వారి కుటుంబ సభ్యులకు ఆలయ కమిటీ ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పిల్లి కృష్ణ కళ్యాణ్, పిల్లి రాధాకృష్ణ, కృష్ణ సరిత, ఆలయకమిటి మాతా లక్ష్మణ్, గింజల శ్రీనివాసరావు, బుజ్జి, జగన్, వీరగని వెంకటేశ్వరరావు, తాతపూడి రామకృష్ణ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్లను విధుల్లోకి తీసుకోవాలి

**– ఎన్నికల్లో ఇచ్చిన హామీ అమలుచేయాలి**
**– వాలంటీరుల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామన్న సిఐటియు**




**కాకినాడ,మేజర్‌న్యూస్ :** వాలంటీర్ల రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా కాకినాడ కలెక్టరేట్ వద్ద తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా కోశాధికారి మలకా వెంకటరమణ మాట్లాడుతూ నేడు అధికారంలో ఉన్న చంద్రబాబు ప్రభుత్వం గత సంవత్సరం ఇదే ఉగాది రోజున తీపికబురు చెబుతున్నామని చెప్పి వాలంటీర్లను కొనసాగిస్తాము, 5 వేలు కాదు పదివేల రూపాయలు వేతనం ఇస్తానని ఆనాడు హామీ ఇచ్చారని, ఎన్నికల్లో కూడా ఈ యొక్క హామీని ప్రస్తావించారని, కానీ నేడు ఆ హామీని మరిచి వాలంటీర్లను రోడ్డున పడేశారని అన్నారు. ఉగాది రోజు తీపి కబురు అన్న మన ముఖ్యమంత్రి నేడు ఆ తీపి కబురు నిజం చేసే పని ఎందుకు చేయట్లేదని ప్రశ్నించారు. గత తొమ్మిది నెలల నుంచి వాలంటీర్లను గాల్లో పెట్టి వారికి బకాయి వేతనం చెల్లించకుండా ఇంటికి పంపించేశారని అన్నారు. తక్షణమే వాలంటీర్ల బకాయి జీతాలు చెల్లించి వారిని విధుల్లోకి తీసుకుని పదివేల రూపాయలు వేతనం చెల్లించాలని కోరారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆనాడు 5 వేలు ఏమి సరిపోతాయి నా ఆడపడుచులకు 10 వేల రూపాయలు వేతనం ఇస్తానని అన్నారని, కానీ నేడు ఆడపడుచులను మరిచి పది నెలల నుంచి పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆలోచించి వాలంటీర్లను విధుల్లోకి తీసుకుని వారి సమస్యలన్నీ పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో ఈ ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో వాలంటరీ యూనియన్ లీడర్ వరుణ్, రమేష్, అజయ్, మధుబాబు, లక్ష్మి, సుభద్ర, శ్రావణి, పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలి

**– జిల్లా రెవెన్యూ అధికారి రాజకుమారి**






**అమలాపురం, మేజర్ న్యూస్ :** సృష్టికి ఆది, తెలుగువారి తొలి పండగ ఉగాదని, శ్రీ విశ్వావసు నామ ఉగాది ప్రజలందరి జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని జిల్లా రెవెన్యూ అధికారి బి.ఎల్.ఎన్.రాజకుమారి అభిలాషించారు. ఆదివారం స్థానిక కలెక్టరేట్ నందు శ్రీ విశ్వావసు నామ ఉగాది సంవత్సర వేడుకలు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో తెలుగు సాంప్రదాయం ఉట్టిపడేలా వైభవోపేతంగా వేద పండితుల పంచాంగ శ్రవణం కవి సమ్మేళనాలతో ఘనంగా నిర్వహించారు. తొలుతగా సన్నాయి బృందం చే ఉగాది మహోత్సవ శుభ మంగళ నాదస్వరం నిర్వ హించి, గణపతి పూజ చేసి వేడుకలు ప్రారంభించారు తదుపరి ఆదిరాజు నారా యణమూర్తిచే వేద పఠనం నిర్వహించారు. అదేవిధంగా పాణంగిపల్లి సూర్యనారా యణచార్యులుచే పంచాంగ శ్రవణం నిర్వహించారు. తదుపరి కవి సమ్మేళనాన్ని ఆరుగురు పండితులతో తెలుగు సాంప్రదాయాలకు అద్దం పట్టే రీతిలో నిర్వహించారు. వేద పండితులు, పంచాంగకర్తలను అధికారులు నగదు పురస్కారాలు ప్రశంసా పత్రాలు జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ తెలుగువారి పండుగలు ఆచార వ్యవహారాలు, సంస్కృతి సాంప్రదాయాలు కళలు జాతిని సజీవంగా నిలుపుతాయని, మన ముంగిళలకు వచ్చిన ఉగాది తెలుగువారి వారసత్వపు పండుగని, శ్రీ విశ్వావసు ఉగాది పండుగ తరుణంలో అందరికీ ఆమె ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. చైత్ర మాసపు శోభను వసంతాన్ని మోసుకు వచ్చిన శ్రీ విశ్వావసు నామ ఉగాది తెలుగు లోగిళ్ళు సిరి సంపదలతో పచ్చగా ఉండాలని మన స్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ సరికొత్త శోభను శ్రీ విశ్వావసు నామ ఉగాది తీసుకొని రావాలన్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ వి.సత్యనారాయణ మాట్లాడుతూ చైత్ర శుద్ధ పాడ్యమి రోజున సూర్యోదయం వేళలో బ్రహ్మదేవుడు సృష్టిని సృష్టించాడని, అదే రోజున వసంత రుతువు కూడా ప్రారంభమవుతుందన్నారు. ఆ దిశగా నూతన జీవనానికి నాందిగా ఉగాది పండుగను జరుపుకుంటారన్నారు. కొత్త సంవత్సరానికి నాంది పలుకుతూ ఆధ్యాత్మికతను పెంపొందించుకునే పండుగ ఉగాదన్నారు. ప్రకృతిని సంస్కృతిని పరిరక్షించేది ఉగాదన్నారు. ఏడాది పొడవునా వివిధ పర్వాలకు ఆది పండుగ ఉగాదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు ఐ.వి.రావు, డిఐపిఆర్ఓ కె.లక్ష్మీనారాయణ, పశుసంవర్ధకశాఖ అధికారి వెంకట్రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.దుర్గారావు దొర, జిల్లా ఖజానా అధికారి రామనాథం, విద్యాశాఖ మౌలిక వసతులు కల్పన డివిజనల్ ఇంజనీర్ సుబ్బరాజు, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ బాల సరస్వతి, కలెక్టరేట్ సిబ్బంది కృష్ణ కాంత్, భరత్, వేద పండితులు మాకే బాలార్జున సత్యనారాయణ, మరలా నరసింహమూర్తి, బి.వి.వి.సత్యనారాయణ, పి.సత్య నారాయణ, ఆకొండి ధన్వంతరి, జీవీఎస్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య "ఫోరెన్సిక్స్" మ్యాగజైన్ 5వ సంచిక ఆవిష్కరణ



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** ప్రతిష్టాత్మక ఆదిత్య ఫోరెన్సిక్స్ సైన్స్ మ్యాగజైన్ ఫోరెన్సిక్స్ యొక్క 5వ సంచికను జి భిందు మాధవ్ ఐపీఎస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల ప్రిన్సిపాల్ విలాస్ అనిల్ చవాన్ మరియు ఫోరెన్సిక్స్ సైన్స్ విభాగాధిపతి బివిఎస్ఎస్ ఉదయనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేర పరిశోధనలో ఫోరెన్సిక్ పరిశోధన, కేస్ స్టడీస్ మరియు సాంకేతిక ఆవిష్కరణలలో తాజా పురోగతులను గురించి చక్కగా వివరించారు అని, ఆధునిక నేర పరిశోధనలలో ఫోరెన్సిక్స్ సైన్స్ యొక్క పెరుగుతున్న ప్రాముఖ్యతను మరియు యువ తరం ఈ రంగానికి తోడ్పడాలని కోరారు. ఈ పత్రిక విద్యార్థులు, నిపుణులు మరియు ఫోరెన్సిక్స్ నిపుణులకు విలువైన నమ్మకమైన నేస్తంగా పనిచేస్తుంది, ఉద్భవిస్తున్న ఫోరెన్సిక్స్ పద్ధతులు మరియు పద్ధతులపై అంతర్దృష్టులను అందిస్తుంది అన్నారు. సంపాదకీయ బృందానికి ప్రశంసలు తెలిపారు.

# పి-4 కార్యక్రమానికి వెళ్లిన ప్రజలు

**– బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే రాజప్ప ఆర్డిఓ శ్రీరమణి**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఈనెల 30వ తేది ఆదివారం మధ్యాహ్నం రాష్ట్ర సచివాలయం వెనుక పి–4 విధానాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లాంచనంగా ప్రారంభించనున్న నేపధ్యంలో అందుకు సంబంధించి ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న పి–4 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఉగాది పర్వదినం నాడు అమరావతి వేదికగా నిలవనుంది. 30వ తేదీ సాయంత్రం 5గం.ల నుండి రాత్రి 7గం.ల వరకూ ఈకార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి వచ్చే వారందరినీ ఆదివారం మధ్యాహ్నం 3గం.ల లోపు వేదిక వద్దకు తీసుకు వచ్చేందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంది. ఈ కార్యక్రమం కోసం, కాకినాడ జిల్లా పెద్దాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుండి వివిధ గ్రామాలకు చెందిన వారు సుమారు 50 మంది ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం నుండి బస్ బయలుదేరింది. ఈ కార్యక్రమంలో పెద్దాపురం ఆర్డీఓ శ్రీరమణి, పెద్దాపురం ఎంపిడివో మరియు ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానంలో ఉగాది పురస్కరించుకుని ప్రత్యేక పూజలు

**– అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే చినరాజప్ప**



**పెద్దాపురం, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు ఆదివారం శ్రీవిశ్వావసు నామ సంవత్సర ఉగాది సందర్భంగా శ్రీ అమ్మవారిని పెద్దాపురం ఎమ్. ఎల్.ఏ నిమ్మకాయల చినరాజప్ప, వారి కుమారుడు రంగనాగ్ మరియు జనసేన జిల్లా అధ్యక్షుడు కాకినాడ జిల్లా 'కుడా' చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు,రాజా సూరిబాబురాజు, తదితరులు శ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు వారికి ఆలయ సహాయ కమీషనర్ కె విజయలక్ష్మి, వేద పండితులు, అర్చకులు, అసాదులచే వేద ఆశీర్వాదం, తీర్థ ప్రసాదాలు ఇవ్వడం జరిగింది అనంతరం పంచాంగ శ్రవణం కార్యక్రమము మరియు సాంస్కృతిక కార్యక్రమం తోట భారతి మాధవపట్నం వారిచే కూచిపూడి భరతనాట్యం తదుపరి ఉగాది పచ్చడి,క్షిరాన్నం ప్రసాదం భక్తులకు వితరణ చేయడమైనది ఈ కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది వెంకటరమణ, భక్తులు పాల్గొన్నారు.